TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

www.adaabcyberabad.com
epaper.adaabcyberabad.com
adaabcyberabad@gmail.com

ఎడిటర్ : బిల్లాల్‌పూర్‌సారా శివ కుమార్ | సంపుటి : 1 | సంచిక : 28 | మంగళవారం, 11 ఆగస్టు, 2026 | పేజీలు - 4 | వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR | VOLUME : 1 | ISSUE: 28 | 11-08-2026 (TUESDAY) | PAGES: 4 | RS : 5/-

### కరెన్సీ నోట్లకు ఉండే భద్రతా ఫీచర్లను పట్టాదారు

## పాస్ పుస్తకాలకు ఇస్తున్నాం




**అమరావతి:** ప్రజా సమస్యల పరిష్కారమే తమ ఏకైక అజెండా అని సీఎం చంద్రబాబు అన్నారు. సుపరిపాలనే తమ మొదటి ప్రాధాన్యత అని పేర్కొన్నారు. ఏలూరు జిల్లా కలిదిండిలో చంద్రబాబు పర్యటించారు. 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు."ప్రధాని మోదీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ సూపర్ స్పీడ్‌లో పరుగెడుతోంది. రాష్ట్రంలో రెవెన్యూ సమస్యలు పరిష్కారమయ్యే వరకూ అధికారులు గట్టిగా పని చేయాల్సిందే. పట్టాదార్ పాస్ పుస్తకంపై వేరే వాళ్ల ఫొటో వేసుకుంటే ఊరుకుంటామా? గత ప్రభుత్వ విధ్వంసం వల్ల అనేక సమస్యలు వచ్చాయి. భూసమస్యలపైనే ఎక్కువ అర్జీలు వచ్చాయి. ఎట్టి పరిస్థితుల్లో భూసమస్యలను పరిష్కరించాలని అనుకున్నాం.""సమస్యలు పరిష్కరిస్తేనే జనాలు జై కొడతారు. లేకపోతే చూశాం కదా 11కి పరిమితం చేశారు. బటన్ నొక్కడం, పరదాల చాటున రావడం, సభలు పెట్టి చెట్లు నరికేయటం గత పాలకులు చేశారు. కానీ మేం ప్రతీ నెలా ప్రజల సమస్యలను తెలుసుకోవాలనే ఈ సమావేశాల ద్వారా ప్రజల్ని కలుస్తున్నాం. కరెన్సీ నోట్లకు ఉండే పటిష్టమైన భద్రతా ఫీచర్లను పట్టాదారు పాస్ పుస్తకాలకు కూడా అమలు చేస్తున్నాం. బ్లాక్ చెయిన్ టెక్నాలజీ ద్వారా ఆస్తుల వివరాలను ట్యాంపర్ చేయకుండా భద్రత కల్పించాం. క్యూఆర్ కోడ్ సహా ఇతర సాంకేతిక పరమైన భద్రతా ఫీచర్లను ఏర్పాటు చేశాం. 32.32 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలను ఇప్పటి వరకూ రైతులకు, భూ యజమానులకు అందించాం. 9365 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసి 68.64 లక్షల పాస్ పుస్తకాలు జారీ చేయాల్సి ఉంది" అని చంద్రబాబు వివరించారు.పాస్ పుస్తకాన్ని ఎవరూ ట్యాంపర్ చేయకుండా : "7450 గ్రామాల్లో 32 లక్షల 22 వేల 346 పాస్‌పుస్తకాలు ఇచ్చాం. పాస్ పుస్తకాన్ని ఎవరూ ట్యాంపర్ చేయకుండా తయారుచేశాం. ఎవరైనా ట్యాంపర్ చేసేందుకు ప్రయత్నిస్తే వెంటనే తెలిసిపోతుంది.

### రష్యాపై ఉక్రెయిన్

## భారీ దాడి.

12 మంది మృతి.39 మందికి గాయాలు



**రష్యా:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రారంభమైన తర్వాత తొలిసారిగా రష్యాకు భారీ నష్టం జరిగింది. ఈ యుద్ధం మొదలైన తర్వాత ఒకేసారి అత్యధిక ప్రాణ నష్టం సంభవించింది. రష్యాపై తాజాగా ఉక్రెయిన్ జరిపిన డ్రోన్ దాడిలో ఏకంగా 12 మంది మరణించారు. మరో 39 మంది వరకు గాయపడ్డారు. సెంట్రల్ రష్యా, టాటార్‌స్తాన్ పరిధిలోని నినేకామ్స్క్ పట్టణంపై ఉక్రెయిన్ డ్రోన్‌తో దాడి చేసింది. ఈ విషయాన్ని స్థానిక మీడియా సోమవారం వెల్లడించింది. నినేకామ్స్క్ పట్టణం ఉక్రెయిన్ సరిహద్దుకు దాదాపు 1,000 కిలోమీటర్లకుపైగా దూరంలో ఉంటుంది.

### మనుషులకు 'ఆధార్' లాగే..

## భూములకూ 'భూధార్'




**హనుమకొండ, ఆగస్టు 10:** జిల్లాలోని ఎల్కతుర్తిలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ, పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా గత పాలకులు ఆర్భాటంగా అనేక డివిజన్లు, జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేశారని.. ఎక్కడ కూడా ఆఫీసులు, ఇతరత్రా సౌకర్యాలు ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.600 కోట్లు మంజూరు చేశామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 180 రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయాలు, ఆర్డీవో కార్యాలయాలను యుద్ధ ప్రాతిపదికన సంవత్సరంలోపు పూర్తి చేశామని తెలిపారు.ధరణిని బంగాళాఖాతంలో వేశామని.. భూభారతి చేపట్టి రైతులకు పూర్తి భద్రత, భరోసా ఇచ్చేలా భూములను ప్రక్షాళన చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి రెవెన్యూ విలేజ్‌లోని ప్రతి అంగుళాన్ని సర్వే చేసి మనిషికి ఎలాగైతే ఆధార్ ఉందో, భూములకు కూడా భూధార్ ఇస్తామని చెప్పారు. రైతులందరి సహకారంతో భూముల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒక భద్రత, భరోసా కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

### తెలంగాణలో ముగిసిన

## సర్ ప్రక్రియ




**హైదరాబాద్:** తెలంగాణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎన్యూమరేషన్ ప్రక్రియ ముగిసింది. రాష్ట్రంలో మొత్తం 3,38,26,448 మంది ఓటర్లు ఉన్నట్లు అధికారులు తేల్చారు. తెలంగా ణలో 73,95,954 మంది ఓటర్లను తొలగిం చినట్లు సమాచా రం. ఇప్పటివరకు 2,64,30,4 94 ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తయ్యింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 78.14 శాతం డిజిటలైజేషన్ నమోదైంది. అత్యధికంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో 94.30 శాతం డిజిటలైజేషన్ పూర్తయ్యింది. ఆ తర్వాతి స్థానాల్లో మెదక్ 90.54 శాతం, సూర్యాపేట 90.43 శాతంతో ఉన్నాయి. ఇక, హైదరాబాద్ 27,74,687 ఎన్యూమరేషన్ ఫారాలతో 58.58 శాతం డిజిటలైజేషన్ పూర్తై చివరి స్థానంలో నిలిచింది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 63.82 శాతం, రంగారెడ్డి జిల్లాలో 64.91 శాతం, కుమురం భీమ్ ఆసిఫా బాద్ జిల్లాలో 89.45 శాతం, జగిత్యాల జిల్లాలో 89.60 శాతం డిజిటలైజేషన్ పూర్త య్యింది. రెండు సార్లు గడువు పొడిగించినప్పటికీ హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో డిజిటలైజేషన్ శాతం పెరగలేదు.కాగా, తెలంగాణలో సర్ ప్రక్రియ పూర్తయినట్లు ఈనెల 12న సీఈవో ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. అలాగే, ఈ నెల 17న ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల కానున్నట్లు సమాచారం. ఆ తర్వాత నెల రోజుల పాటు అభ్యంతరాల స్వీకరణ కొనసాగనుంది. అక్టోబర్ 19న తుది ఓటర్ల జాబితా విడుదల కానుంది.

### నాగార్జునసాగర్‌లో

## వరుణయాగం

- పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు
- నాగార్జునసాగర్‌లో విజయ్ విహార్ టూరిజం గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో వరుణయాగం
- పూర్ణాహుతిలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి దంపతులు
- హాజరైన మంత్రులు, ముఖ్యనేతలు

**నాగార్జునసాగర్:** రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని కాంక్షిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో వరుణయాగం నిర్వహించింది. సాగర్‌లోని విజయ్ విహార్ ప్రాంగణంలో తెల్లవారుజామున 4 గంటలకు యాగ క్రతువు ప్రారంభం అయింది. యాదగిరిగుట్ట దేవస్థానం అర్చకులు, వేద పండితులు సూచించిన మేరకు 11 హోమ గుండాలతో 108 మంది రుత్వికులు ఈ క్రతువును నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ వైదిక క్రతువు వైభవోపేతంగా సాగింది. వరుణయాగం చివర్లో జరిగే పూర్ణాహుతితో యాగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు.నదులు పరవళ్లు తొక్కాలని - రైతాంగం సుభిక్షంగా ఉండాలని : సాగర్‌తో పాటు రాష్ట్రంలోని అన్ని జలాశయాలు, చెరువులు నిండాలని, కృష్ణా, గోదావరి నదులు పరవళ్ళు తొక్కాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ వరుణయాగం నిర్వహించినట్లు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతాంగ ప్రయోజనాలే తమ ప్రభుత్వానికి ప్రథమ ప్రాధాన్యమని మంత్రి ఉత్తమ్ వివరించారు. ప్రతి నీటి చుక్కను జాగ్రత్తగా వినియోగిస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పరంగా అన్ని చర్యలు తీసుకుంటూనే, సంస్కృతి, అనుగ్రహాన్ని కూడా కోరుకుంటున్నామని మంత్రి చెప్పారు.పూర్ణాహుతి అనంతరం ముఖ్యమంత్రి నాగార్జున సాగర్ డ్యామ్‌ను పరిశీలించారు.



జలాశయంలో డెడ్ స్టోరేజ్‌కు చేరిన నీటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరుణయాగంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులు, దేవాదా య శాఖ మంత్రి కొండా సురేఖ, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జానారెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర , ముఖ్యనేతలు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

### 'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా

## దేశభక్తి చాటాలి



**హైదరాబాద్, ఆగస్టు 10:** 'హర్ ఘర్ తిరంగా'తో ప్రతి ఇంటా దేశభక్తి చాటాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపునిచ్చారు. (సోమవారం) తన ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 14న ట్యాంక్ బండ్ దగ్గర భారీ 'తిరంగా యాత్ర'ను నిర్వహిస్తున్నామ ని. పార్టీల కతీతంగా ప్రజలందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు.రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని రాంచందర్ రావు అన్నారు. అందులో భాగంగానే ఈరోజు 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో పాల్గొని యువతతో కలిసి తన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసినట్లు తెలిపారు. ప్రజలందరూ స్వచ్ఛందంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ఇళ్లపై జెండాలు ఎగురవేయాలని కోరారు. అలాగే ఆగస్టు 14న హైదరాబాద్ ట్యాంక్ బండ్ దగ్గర చాలా పెద్ద ఎత్తున 'తిరంగా యాత్ర' నిర్వహిస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వెల్లడించారు. హైదరాబాద్ ప్రజలందరూ కుల, మత, రాజకీయ విభేదాలను పక్కనబెట్టి, దేశం కోసం ఈ తిరంగా యాత్రలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

### వర్షాల కోసం తెలంగాణ సర్కార్

## మహా వరుణ యాగం



**హైదరాబాద్ :**రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కృష్ణానది తీరాన నాగార్జునసాగర్ లో మహా వరుణ యాగాన్ని నిర్వహిస్తోంది. రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, కృష్ణా, గోదావరి నదులు జలకళతో పరవళ్లు తొక్కాలని, రైతాంగం సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించి ఈ యాగం నిర్వహిస్తోంది. వేకువ జామున నాలుగు గంటలకే మొదలైన మహా వరుణ యాగంలో రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దంపతులు ఆది పూజ నిర్వహించి యాగాన్ని ప్రారంభించారు.యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు, వేదపండితు ల ఆధ్వర్యంలో యాగ క్రతువు కొనసా గుతోంది. వేద పండితులు, 11 హోమ గుండాల్లో దేవతా ఆవాహనం చేసి వరుణ యాగాన్ని ప్రారంభి ంచారు. తొలుత వేద పండితులు, రిత్వికులు మంత్రోచ్చారణల మధ్య విశ్వక్సేనుడికి ప్రత్యేక పూజలు చేశారు. యాగం నిర్విఘ్నంగా సాగాలని విగ్నేశ్వరుడిని పూజించారు. యా గస్థలం, యజమానులు, పాల్గొనే ఋత్వికుల శుద్ధి చేసి పుణ్యాహ వాచనంతో యాగశాల ప్రవేశం చేశారు. పవిత్ర కృష్ణానది జలంతో కలశాలను ఏర్పాటు చేసి, వాటిలో దేవతా ఆవాహనం చేసి కలశ స్థాపన చేశారు.108 మంది రుత్వికులు.. 11 హోమగుండాలు.. యాగశాల అంతా ఆధ్యాత్మిక శోభతో నిర్విరామంగా కొనసాగు తోంది. కృష్ణా, గోదావరి పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా వర్షాలు కురవాలని సంకల్పిస్తూ వరుణ యాగాన్ని ఘనంగా నిర్వహిస్తున్నారు.

### ప్రధాని మోదీ ప్రతిష్ఠ నాశనమైంది- అమిత్ షా

## రాజీనామా చేయాల్సిందే



**ఢిల్లీ:**ఢిల్లీలో నిరసన తెలిపిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడంపై లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. స్టూడెంట్స్‌పై లాఠీఛార్జ్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనతో ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ఠ నాశనమైందని ఆరోపించారు. దానిని తిరిగి పునర్నిర్మించలేరని పేర్కొన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, మరే ఇతర అధికారులు గానీ వారి చర్యల పర్యవసానాల నుంచి తప్పించుకోలేరని అన్నారు. ఓ జాతీయ వార్తాపత్రికకు రాసిన వ్యాసంలో రాహుల్ గాంధీ ఈ మేరకు మోదీ సర్కార్‌పై విమర్శనాస్త్రాలు సంధించారు."జులై 20న దేశవ్యాప్తంగా వేలాది మంది యువత తాము ఎన్నుకున్న నాయకుడి నుంచి జవాబుదారీతనాన్ని ఆశించారు. కాస్త ఆలస్యమైనా యువతకు ఆ జవాబుదారీతనం లభిస్తుంది. జులై 20న దేశ యువత విద్యా వ్యవస్థ, పేపర్ లీక్‌లపై జవాబుదారీతనాన్ని డిమాండ్ చేస్తూ ఏకమయ్యారు. అన్ని కులాలు, వర్గాలు, ప్రాంతాలు, మతాలకు చెందిన విద్యార్థులు ఈ నిరసనల్లో పాల్గొన్నారు. న్యాయం కోసం డిమాండ్ చేసేంత ధైర్యం, తమ రాజ్యాంగ హక్కులను తెలుసుకునేంత వివేకం, పోరాడి గెలవగలమని నమ్మేంత నిబద్ధత విద్యార్థులకు ఉన్నాయి. నిరసనకారులు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, నవ్వుతూ, చేతులు పట్టుకుని ఐక్యంగా నిలబడడాన్ని యావత్ దేశం ఆశ్చర్యంతో చూసింది. ఈ నిరసనలు భారతదేశపు గర్వించదగిన వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లాయి. ఈ సంప్రదాయమే దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించిపెట్టింది. "

మంగళవారం,
ఆగస్టు 11, 2026

TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD



# మేడారం సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకున్న మంత్రి సీతక్క

**– తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతలను మంత్రి దనసరి అనసూయ సీతక్క దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు**





**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:**ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి అనసూయ సీతక్క, ఆలయ పీటీ బీమ్స్, క్యూ లైన్లు, మీడియా టవర్లు, గ్రానైట్ పనులతో పాటు ఆలయ ప్రాంగణం వెనుక భాగంలో ఏర్పాటు చేయనున్న నూతన క్యూ లైన్ ఏర్పాటుకు అవసరమైన అంశాలను పరిశీలించారు. ఈవో కార్యాలయ పరిసరాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు
ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్ జీ, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, మండల అధ్యక్షులు మంకిడి నరసింహ స్వామి , డీపీఓ వెంకయ్య, పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు , స్థానిక సర్పంచ్ పీరీల భారతి –వెంకన్న , ఆత్మ డైరెక్టర్ జక్కుల రేవంత్ యాదవ్ , మాజీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్ , మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర రావు , సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్ , జిల్లా కార్యదర్శి ఇర్ప సునీల్ , మాజీ ఎంపీటీసీ బత్తిని రాజు గౌడ్ , మేడారం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రానా రమేష్ , సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య , జిల్లా నాయకులు తాండాల శ్రీను , సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు గడ్డం నాగ భూషణం , సర్పంచులు సర్పంచ్ తోలేం కృష్ణ ఉప సర్పంచ్లు కట్కూరి భాస్కర్ రెడ్డి , ఆల కుంట వనిత – కృష్ణ , మండల నాయకులు మడకం శోభన్ , అనుమాండ్ల రాజీ రెడ్డి , ఆలేటి జైపాల్ రెడ్డి , కల్వల సమ్మయ్య , ఎండీ ఆదిల్ , తాడ్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు పాక రాజేందర్ , తదితర నాయకులు పాల్గొన్నారు

# అల్విన్ కాలనీలో ఘనంగా శ్రీ మహంకాళి బోనాల జాతర



**ఆదాబ్ సైబరాబాద్, శేరిలింగంపల్లి:** శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ ఫేజ్–2లో శ్రీ మహంకాళి బోనాల జాతర సందర్భంగా ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కట్ట శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు శ్రీదేవితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జిల్లా గణేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అల్విన్ కాలనీ లాస్ట్ బస్టాప్ నుంచి శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయం వరకు ఫలహారం బండి ఊరేగింపు నిర్వహించారు. పోతరాజుల విన్యాసాలు, భక్తుల కోలాటాలు, నృత్యాలతో ఊరేగింపు ఉత్సాహభరితంగా సాగింది. పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు, భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ.. అమ్మవారి దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. తనను కార్యక్రమానికి ఆహ్వానించి అమ్మవారి ఊరేగింపులో పాల్గొనే అవకాశం కల్పించిన అల్విన్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సొసైటీ పెద్దలు కృష్ణారెడ్డి, సమ్మారెడ్డి, కొండారెడ్డి, స్వరాజ్యం, శ్రీనివాసరావుల ప్రోత్సాహంతో ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారని పేర్కొన్నారు. వారి ఆదరణ, ప్రేమ తనపై ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుట్ట సాయి, స్వరూప్, బంగారి సాగర్, ఎల్లాగౌడ్, దయానంద్, రాజుయాదవ్, నవీన్, ధీరజ్ తదితరులతో పాటు కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎం

# మాజీ సర్పంచ్ మేకల బాయమ్మ మృతికి సంతాపం



**ఆదాబ్ సైబరాబాద్,మేడ్చల్:**మేడ్చల్ మండలం రాజబొల్లారం గ్రామ మాజీ సర్పంచ్ మేకల బాయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. ఆమె అంత్యక్రియలు ఆమె స్వగ్రామం ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్‌లో నిర్వహించారు. బాయమ్మ మృతి విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ అపమ్మగారి పద్మజగన్ రెడ్డి ఘనపూర్‌కు వెళ్లి ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పద్మజగన్ రెడ్డి మాట్లాడుతూ.. తాను ఎంపీపీగా ఉన్న సమయంలో బాయమ్మ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించారని గుర్తు చేశారు. ఆ సమయంలో ఇద్దరం కలిసి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నామని తెలిపారు. బాయమ్మ భర్త రాములు కూడా గతంలో ఎంపీటీసీ సభ్యుడిగా పనిచేశారని పేర్కొన్నారు. రాజబొల్లారం గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి బాయమ్మ, రాములు దంపతులు ఎంతో కృషి చేశారని పద్మజగన్ రెడ్డి కొనియాడారు. బాయమ్మ మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.


# రైతు కార్మికులు తిరగబడితే ప్రభుత్వానికి పతనం తప్పదు

**– సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారి దిగ్బంధనం**
**– సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి**



**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:**అమెరికాతో చేసుకున్న వ్యవసాయ ఒప్పందాలను విరమించుకోవాలికార్మిక హక్కులను కాలరాసే లేబర్ కోడ్ లను రద్దు చేయాలివిబిజీ రాంజీ చట్టాన్ని వెంటనే రద్దు చేసి పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి రైతులు కార్మికుల తిరగబడితే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి పతనం తప్పదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సోమ మల్లారెడ్డి హెచ్చరించారు. సోమవారం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అన్సరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ అఖిలభారత సంయుక్త కార్మిక సంఘాల జైల్ బరో పిలుపులో భాగంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం గోవిందరావుపేట మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రాకపోకలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అనంతరం మల్లారెడ్డి రైతు కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందని ఆరోపించారు . కార్మిక హక్కులను కాలరాస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని 12 గంటలకు పోడగించిందని అన్నారు. కనీస వేతన చట్టాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. .దీని ద్వారా కార్మికులకి సంఘం పెట్టుకునే హక్కు సమ్మె లేకుండా చేస్తున్నారని విమర్శించారు కార్మికులు రక్త తర్పణంతో వచ్చిన 8 గంటల పని దినాన్ని రద్దుచేసి 12 గంటల పని విధానం తీసుకువచ్చారని ఆరోపించారు. అంబానీ ఆదానీలకు లక్షల కోట్ల దోచిపెట్టె జేబు సంస్థలు బిజెపి ప్రభుత్వం మారిందని విమర్శించారు. జీరో టారిఫ్ తో అమెరికాతో చేసుకున్న వ్యవసాయ దిగుమతి ఒప్పందాలు వలన భారత రైతాంగానికి తీరని నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే కేంద్ర ప్రభుత్వ విధానం వలన రైతాంగం తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని అన్నారు. గ్రామీణ పేదలకు ఎంతో ఉపయోగంగా ఉండే ఉపాధి పథకాన్ని రద్దుచేసి విబిజీ రామ్ బిల్లును తీసుకురావడం వలన పేద ప్రజలు తీవ్రంగా నష్టపోతారని తెలిపారు. వెంటనే విబిజి రాంజీ చట్టాన్ని రద్దుచేసి దాన్ని స్థానంలో పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పొదిల్లా చిట్టిబాబు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తీగల ఆగిరెడ్డి ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి గొంది రాజేష్ కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల మురళి, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మండల నాయకులు ధనలక్ష్మి ,భాగ్య లక్ష్మి పి సరిత అరుంధతి పద్మావతి గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి గరుగు ఐలయ్య, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కొట్టే కృష్ణారావు, కదారి నాగరాజు పల్లపు రాజు గుండు రామస్వామి గుండు లెనిన్ కాప కోటేశ్వరరావు, కన్నోజు సదానందం, మోటెం సాంబయ్య, జంపాల అనిల్, పురుషోత్తం రెడ్డి,అశోక్, బ్రహ్మచారి, సువర్ణ ,సులోచన, శ్రీనివాస్ రెడ్డి,కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీనరసింహ స్వామి కాలనీలో బోనాల సంబరాలు



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్ :** చంద్రపురి కాలనీ డివిజన్–2లోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి కాలనీ ఫేజ్–1లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆషాఢ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలతో ఊరేగింపుగా తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాలతో వేడుకలు భక్తిశ్రద్ధలతో సాగాయి. కాలనీవాసులు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.సి. శ్రీకాంత్, మంద లక్ష్మీనారాయణ, కారింగుల శంకర్‌గౌడ్, బుడిద వెంకటేష్, కాలనీ వాసులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించాలి

**– కిసాన్, కార్మిక సంఘాల నాయకుల డిమాండ్**




**ఆదాబ్ సైబరాబాద్, కోస్గి :**సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం), కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో కోస్గి, మద్దూరు మండల కేంద్రాల్లో నిర్వహించిన జైలు భరో కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకుని పలువురు నాయకులను అరెస్టు చేయడాన్ని సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కోస్గి పోలీస్ స్టేషన్ ఎదుట టీయూసీఐ నాయకులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సబ్ డివిజన్ కార్యదర్శి కొండ నర్సింహులు, టీయూసీఐ నారాయణపేట జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటి నర్సింహులు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం స్వదేశీ, విదేశీ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, రైతులు, కార్మికులు, సామాన్య ప్రజలు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా వ్యాపార సంస్థలకు వ్యతిరేకంగా విధానాలను అమలు చేస్తోందని ఆరోపించారు. ఈ విధానాల కారణంగా దేశంలో పేదరికం, ఆర్థిక అసమానతలు తీవ్రంగా పెరుగుతున్నాయని అన్నారు. 1942లో బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా 'క్విట్ ఇండియా' ఉద్యమం నిర్వహించి దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్ఫూర్తితో.. భారత వ్యవసాయ రంగం నుంచి కార్పొరేట్ సంస్థలు వైదొలగాలని, రైతులను, వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. క్విట్ ఇండియా ఉద్యమం 84వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జైలు భరో కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు తెలిపారు. కార్మికులు సమ్మె చేసే హక్కును, ఎనిమిది గంటల పని విధానాన్ని దెబ్బతీసేలా, కార్మికులు సంఘాలను ఏర్పాటు చేసుకునే అవకాశాలను పరిమితం చేసేలా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని నాయకులు విమర్శించారు. 2026 మే 8, 9 తేదీల్లో నిబంధనలు రూపొందించి లేబర్ కోడ్‌ల అమలుకు కేంద్రం చర్యలు చేపట్టిందని ఆరోపించారు. కార్పొరేట్ కంపెనీలు, పెట్టుబడిదారుల ప్రయోజనాలను కాపాడేందుకే లేబర్ కోడ్‌ల అమలు, ఉదారవాద ఆర్థిక విధానాలను కేంద్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోందని వారు విమర్శించారు. కార్మికుల హక్కులను పరిరక్షించేందుకు గతంలో ఆరు సార్లు సార్వత్రిక సమ్మెలు, అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించినట్లు తెలిపారు. రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మికుల జీవించే హక్కును కాపాడేందుకు పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీ కల్పించాలని, రుణమాఫీ చట్టం చేయాలని, పంటల బీమాను సమర్థవంతంగా అమలు చేయాలని, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**– అరెస్టయిన నాయకులు**

ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ సబ్ డివిజన్ కార్యదర్శి కొండ నర్సింహులు, టీయూసీఐ నారాయణపేట జిల్లా సహాయ కార్యదర్శి ఎదిరింటి నర్సింహులు, పీవైఎల్ జిల్లా నాయకులు కొండ అంజి, కాశీ, కార్మిక సంఘం జిల్లా నాయకుడు అంబటి నరసింహులు, రైతు సంఘం జిల్లా నాయకుడు కనకప్ప, టీయూసీఐ గుండుమాల్ మండల అధ్యక్షుడు కృష్ణ, మండల కార్యదర్శి ఇబ్రహీంతో పాటు నరేష్, హనుమంతు, మొగులప్ప, శివకుమార్, వెంకటయ్య, కిష్టప్ప, ఆశప్ప, జంగయ్య, హరీష్ తదితరులు ఉన్నారు.
మొత్తం సుమారు 20 మంది నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని కోస్గి పోలీస్ స్టేషన్‌లో ఉంచినట్లు సంఘాల నాయకులు తెలిపారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.

# అంబేద్కర్‌నగర్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్ :** జవహర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్‌నగర్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. సుమారు 90 మీటర్ల అండర్‌గ్రౌండ్ డ్రైనేజీతో పాటు సీసీ రోడ్డు నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ జవహర్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేశ్ గౌడ్ ప్రారంభించారు. కాలనీలో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడంతో పాటు, రహదారి నిర్మాణంతో స్థానికులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి రానుందని తెలిపారు. పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# మణికొండ శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయంలో ఘనంగా బోనాల ఉత్సవం

**– ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు**
**– అమ్మవారిని దర్శించుకున్న ప్రత్యేక ఆహ్వానితులు.**



**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్టు,10:**మణికొండలోని శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయంలో బోనాల పండుగ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బ్రహ్మానందం చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఉత్సవాలకు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర స్పోక్స్ పర్సన్ అండ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. మన పూర్వీకుల నుంచి వస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక సంప్రదా యాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బోనాల ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు అమ్మవారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో సెక్రటేరియట్ ఉద్యోగి, ఆత్మీయ బంధువు నరేష్ చారి చురుకైన పాత్ర పోషించారు. ఉత్సవాలకు విచ్చేసిన పెద్దలను, ప్రముఖులను ఆత్మీయంగా సత్కరిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తనవంతు సహకారం అందించారు. సేవాభావంతో, అందరినీ కలుపుకొని ముందుకు సాగిన నరేష్ చారి తీరు పలువురికి ప్రేరణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యుడు బ్రహ్మానందం చారి మాట్లాడుతూ బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ లైఫ్ మెంబర్లు రమణా రెడ్డి, భాస్కర్, సత్యనారాయణ రెడ్డి, అలాగే భరత్, శరత్ తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# ప్రతి ఇంటిపై మువ్వన్నెల



# జెండా

# హాస్టల్‌లో విద్యార్థిపై దాడి

- శ్రీచైతన్య యాజమాన్యంపై తల్లిదండ్రుల ఆగ్రహం

**ఆదాబ్ సైబరాబాద్, దమ్మాయిగూడ :** దమ్మాయిగూడలోని శ్రీచైతన్య స్కూల్ అండ్ హాస్టల్‌లో పదో తరగతి విద్యార్థి అభిషేక్‌పై తోటి విద్యార్థులు దాడి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. శుక్రవారం అర్ధరాత్రి ఒంటిగంట నుంచి తెల్లవారుజాము 4 గంటల వరకు 9--10 మంది విద్యార్థులు కలిసి దాడి చేసినట్లు కుటుంబసభ్యులు ఆరోపించారు. ఈ ఘటనలో అభిషేక్ ముక్కు, చెవి, తల ప్రాంతాల్లో తీవ్ర గాయాలైనట్లు తెలిపారు.తీవ్ర గాయాలతో ఉన్న విద్యార్థిని యాజమాన్యం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించినట్లు సమాచారం. అయితే మెట్లపై నుంచి కిందపడటంతోనే గాయాలయ్యాయని తొలుత విద్యార్థులకు చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. ర్యాగింగ్ పేరుతో దాడి జరిగినట్లు బాధితుడు చెప్పడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు.హాస్టల్‌లో విద్యార్థిపై దాడి జరుగుతున్న సమయంలో సిబ్బంది పర్యవేక్షణ ఎక్కడ ఉందని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఘటనను దాచిపెట్టే ప్రయత్నం




జరిగిందా? అన్న కోణంలోనూ విచారణ జరపాలని కోరుతున్నారు. దాడికి పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్న విద్యార్థులకు టీసీలు ఇచ్చి పంపించడం సరిపోదని, పాఠశాల యాజమాన్యం బాధ్యతను కూడా తేల్చాలని డిమాండ్ చేశారు. ఘటనపై విద్యాశాఖ, బాలల సంక్షేమ శాఖ, పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




## ఆలయాల ముందు చెత్తకుప్పలు

- పవిత్రతను కాపాడేదెవరు?

**ఆదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ :** గబ్బిలాలపేటలోని ఈదమ్మ ఎల్లమ్మ, పెద్దమ్మ ఆలయాల పరిసరాలు చెత్తకుప్పలతో అధ్వానంగా మారాయి. ఆలయాల ముందు తడి, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోవడంతో భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు.
ఇళ్లలోని చెత్తను కొందరు ఆలయాల పరిసరాల్లో పడేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో దుర్వాసన వెదజల్లడంతో పాటు ఆలయాల పవిత్రతకు భంగం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
ఆలయాల పరిసరాలను వెంటనే శుభ్రం చేయడంతో పాటు చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని, నిర్లక్ష్యంగా చెత్త



పడేసే వారిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను స్థానికులు కోరుతున్నారు.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో హైమారెడ్డి

**ఆదాబ్ సైబరాబాద్, మేడ్చల్ :** హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకురాలు, మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్ . హైమారెడ్డి తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నరపరాజు రాంచందర్‌రావు పిలుపు మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. త్రివర్ణ పతాకం దేశ గర్వానికి, వైభవానికి ప్రతీక అని పేర్కొన్నారు. భారత్ అభివృద్ధి పథంలో నిరంతరం ముందుకు సాగాలని ఆకాంక్షించారు.
'మీ సమస్య--మా పరిష్కారం' కార్యక్రమం ద్వారా మేడ్చల్ నియోజకవర్గ ప్రజలకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాన్ని



ఉచితంగా అందిస్తున్నట్లు హైమారెడ్డి తెలిపారు. ప్రజా సంక్షేమానికి తమ సంఘం కృషి చేస్తోందన్నారు.

## సీతక్క అంటే ఒక పేరు కాదు ఒక నమ్మకం

- సీతక్క అంటే ఒక పదవి కాదు ఒక బాధ్యత
- సహజత్వానికి మరో పేరు సీతక్క

**ఆదాబ్ సైబరాబాద్,ములుగు:** పదవిలో ఉన్నా ప్రజల్లోనే నడిచే మనసు,అధికారంలో ఉన్నా ఆప్యాయతే తనకు అలంకారం
హోదాలు ఎన్నొచ్చినా హృదయం మాత్రం సామాన్యమే,సహజత్వానికి మారుపేరు మన సీతక్కే!అడవిబాటలో అడుగేస్తే ఆదివాసీ గుండెల్లో వెలుగు,ఆపదలో ఉన్నవారిని చూస్తే అక్కలా అందించే అండ.కన్నీటి చుక్క కనిపిస్తే కరిగిపోయే కరుణ,కష్టం చెప్పిన ప్రతి మనిషికీ నేనున్నాననే ధైర్యం చేతిలో అధికారం ఉన్నా చేతిలో అహంకారం లేదు,చుట్టూ జన సందోహం ఉన్నా సామాన్యుడిని మరువదు
పేదవాడి గుడిసె తలుపు తట్టే ఆ సరళత,
ప్రజల గుండెల్లో నిలిచిపోయే ఆ మమకారం
పల్లె దారుల్లో నడిచే అడుగుల్లో మట్టి వాసన,
ప్రజల మధ్య పలికే మాటల్లో మనసు పరిమళం.అమ్మలా ఆదరిస్తూ అక్కలా అండగా నిలుస్తూ,ప్రతి గుండెకు చేరువయ్యే ప్రజా నాయకత్వం.కుర్చీ కోసం కాదు కష్టాల్లో ఉ



న్నవారి కోసం,పేరు కోసం కాదు ప్రజల కన్నీరు తుడవడం కోసం.సేవనే శ్వాసగా ప్రజలనే కుటుంబంగా భావిస్తూ,మానవత్వమే తనకు నిజమైన పదవిగా నిలుపుతూ
సీతక్క అంటే ఒక పేరు కాదు ఒక నమ్మకం,
సీతక్క అంటే ఒక పదవి కాదు ఒక బాధ్యత,
సీతక్క అంటే ఒక నాయకురాలు మాత్రమే కాదు ప్రజల మధ్య పుట్టి, ప్రజల కోసం నిలిచే ఒక ఆప్యాయమైన అక్కసాదాసీదా చిరునవ్వులో సౌహార్దం కనిపిస్తుంది,
సామాన్యుడి పలకరింపులో తనదైన బంధం కనిపిస్తుంది.ప్రజల గుండెల్లో ప్రేమగా నిలిచిన ఆపేరేమంత్రి సీతక్క

# ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి రూ.50 లక్షల బీమా సాయం

- యూనియన్ బ్యాంక్ సహకారంతో టీజీఎస్ఆర్టీసీ భరోసా
- కష్టకాలంలో ఉద్యోగుల కుటుంబాలకు కొండంత అండగా ఆర్టీసీ--యూబీఐ భాగస్వామ్యం
- 'సూపర్ సాలరీ సేవింగ్ అకౌంట్'తో ఉచిత ప్రమాద బీమా ప్రయోజనం
- ప్రమాదంలో అంగవైకల్యం పొందిన ఆర్టీసీ డ్రైవర్ కు సహాయం

**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** విధి నిర్వహణలో తీవ్ర ప్రమాదానికి గురై శాశ్వత అంగవైకల్యానికి గురైన టీజీఎస్ఆర్టీసీ డ్రైవర్ కుటుంబానికి సంస్థ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ) అండగా నిలిచాయి. ఉచిత ప్రమాద బీమా పథకం ద్వారా బాధిత డ్రైవర్ కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సహాయం అందించారు.
కరీంనగర్ జిల్లా కోరుట్ల డిపోలో డ్రైవర్‌గా పనిచేస్తున్న ఎండీ. మదార్ (స్టాఫ్ నంబర్ ఈ323013) గత ఏడాది అక్టోబర్ 9న విధి నిర్వహణలో తీవ్ర ప్రమాదానికి గురయ్యారు. కోరుట్ల నుంచి హైదరాబాద్‌కు బస్సు (టిఎస్02జెడ్ 0040)లో వస్తుండగా తెల్లవారుజామున 4.15 గంటల ప్రాంతంలో కుకనూర్‌పల్లి వద్ద బ్రిడ్జిపై నిలిపి ఉంచిన లారీ (టీఎస్08యూఏ4588)ను బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో మదార్ తన కాలును పూర్తిగా కోల్పోయి శాశ్వత అంగవైకల్యానికి గురయ్యారు.ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న ఉద్యోగి శాశ్వత అంగవైకల్యానికి గురై మంచానికే పరిమితం కావడంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక ఇబ్బందులను ఎదుర్కొంది. ఈ క్లిష్ట సమయంలో యూనియన్ బ్యాంక్ అందిస్తున్న 'సూపర్




సాలరీ సేవింగ్ అకౌంట్' ఆ కుటుంబానికి ఆర్థిక భరోసాగా నిలిచింది. టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగులు సంస్థ మార్గదర్శకాల మేరకు యూబీఐలో ఖాతాలు తెరిచి రూపే కార్డులు పొందడంతో, ఈ ఖాతాకు అనుబంధంగా ఉన్న ఉచిత ప్రమాద బీమా ప్రయోజనం బాధిత డ్రైవర్ కుటుంబానికి వర్తించింది.
సోమవారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ వీసీ ఎండీ వై. నాగిరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీజీఎం ఎం. రవీంద్రబాబు, డీజీఎం ఎన్. సత్యనారాయణ బాబ్జితో కలిసి రూ.50 లక్షల విలువైన చెక్కును బాధిత డ్రైవర్ మదార్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా వై. నాగిరెడ్డి మాట్లాడుతూ.. ఉద్యోగులు తమ తప్పు లేకపోయినా రోడ్డు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం లేదా శాశ్వత అంగవైకల్యానికి గురికావడం అత్యంత బాధాకరమన్నారు. టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లప్పుడూ ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. ఆపదలో ఉన్న ఉద్యోగుల కుటుంబాలకు సంస్థ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.
అత్యవసర పరిస్థితుల్లో ఇలాంటి బీమా పథకాలు బాధిత కుటుంబాలకు ఆర్థిక భద్రతతో పాటు ఆత్మస్థైర్యాన్ని అందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఈ ప్రమాద బీమా పథకం ద్వారా 27 మంది ఆర్టీసీ సిబ్బంది కుటుంబాలకు ఆర్థిక ప్రయోజనం చేకూరిందని తెలిపారు. సంస్థ ఉద్యోగులకు విశేష సేవలు అందిస్తున్న యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు సీహెచ్. వెంకన్న, ఎం. రాజశేఖర్, సాలమన్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయపుష్ప, సీపీఎం ఉషాదేవితో పాటు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉద్యోగుల కుటుంబాలకు భరోసా:టీజీఎస్ఆర్టీసీ--యూబీఐ భాగస్వామ్యంతో అందుతున్న ఉచిత ప్రమాద బీమా పథకం ప్రమాదాల సమయంలో ఉద్యోగుల కుటుంబాలకు గణనీయమైన ఆర్థిక భద్రతను అందిస్తోంది. విధి నిర్వహణలో ప్రమాదానికి గురైన మదార్ కుటుంబానికి రూ.50 లక్షల సాయం అందడం ఈ పథకం ప్రాధాన్యతను మరోసారి చాటిచెప్పింది.

## సిద్దాపూర్ డంపింగ్ యార్డు రద్దు కోసం ఆగస్టు 11 న కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నా జయప్రదం చేయండి




**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్ ఆగస్ట్ 10:** షాద్ నగర్ నియోజకవర్గం, కొత్తూరు మండలం సిద్ధాపూర్ మరియు చుట్టుపక్కల గ్రామాల, లంబాడి తండాల ప్రజలందరికీ సిద్ధాపూర్ డంపింగ్ యార్డు వ్యతిరేక జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు సిద్ధాపూర్‌లో "ఎకో" పేరుతో చెత్త కంపెనీ ఏర్పాటు చేసే ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. ఇది కేవలం ఒక గ్రామం సమస్య కాదు షాద్ నగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాల సమస్య మన భూమి, మన వ్యవసాయం, మన పర్యావరణం, మన నీరు, మన రాబోయే తరాల భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న. ఈరోజు మనం మౌనంగా ఉంటే, రేపు మన పిల్లలు దాని మూల్యం చెల్లించాల్సి వస్తుంది. అందుకే ప్రతి గ్రామం నుంచి ప్రతి ఒక్కరూ కదిలి రావాలి. రైతులు, యువత, మహిళలు, గ్రామ పెద్దలు పార్టీలకు అతీతంగా అందరూ ఒక్కటై మన ప్రజా శక్తిని ప్రభుత్వానికి చూపిద్దాం. ప్రజల అభిప్రాయాన్ని, మన గ్రామాల భవిష్యత్తును పక్కన పెట్టి ఏ నిర్ణయం తీసుకున్నా మనం ప్రశ్నిస్తాం, ప్రజాస్వామ్య పద్ధతిలో గట్టిగా వ్యతిరేకిస్తాం. కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆగస్టు 11 మంగళవారం ఉదయం 9:30 గంటలకు జరిగే మహా ధర్నాకు భారీ సంఖ్యలో తరలివచ్చి మన ఐక్యతను చాటుదాం. ఇది ఎవరో ఒక్కరి పోరాటం కాదు---సిద్ధాపూర్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాల, తండాల ప్రతి ఇంటి పోరాటం. మన ఊరు కోసం... మన భూమి కోసం... మన భవిష్యత్తు కోసం... ఇప్పుడే ఒక్కటవుదాం!సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ జీవో 641 రద్దు అయ్యే వరకు కలసికట్టుగా పోరాడుదాం!!"చెత్త కంపెనీ వద్దు --- సిద్ధాపూర్‌కు రక్షణ కావాలి!"
"మన భూమి --- మన హక్కు! మన ఊరు --- మన బాధ్యత!"
మహా ధర్నాకు ప్రతి ఒక్కరూ తప్పక తరలిరండి!ప్రయాణం ఎక్కడ మొదలైనాగానీ... గమ్యం మాత్రం కొత్తూరు తహసీల్దార్ కార్యాలయం!ఇట్లు,
మూడవాత్ రాంబల్ నాయక్,చైర్మన్,
పినపాక ప్రభాకర్,కన్వీనర్,
సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ వ్యతిరేక పోరాట జాయింట్ యాక్షన్ కమిటీ.

# ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యం

- అర్హులైన ప్రతి కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు: మంత్రి పొంగులేటి
- పేదల ఆత్మగౌరవం కాపాడేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ఆదాబ్ సైబరాబాద్,హనుమకొండ :** అర్హులైన ప్రతి పేద కుటుంబానికి సొంతింటిని అందించి వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని లబ్ధిదారులకు సుమారు 394 డబుల్ బెడ్‌రూం ఇళ్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఝాన్సీతో పాటు ప్రజాప్రతినిధులు, అధికారులు, సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమ పథ



కాలను పేదల ఇంటి గడపకు చేర్చుతోందన్నారు. అర్హులకు రేషన్ కార్డులు, సన్నబియ్యం అందించడంతో పాటు పేదింటి ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు డైట్, కాస్మోటిక్ చార్జీలను కూడా పెంచినట్లు చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణం పూర్తికాకుండా నిలిచిపోయిన సుమారు 35 వేల ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద తొలి విడతలో 4.5 లక్షల ఇళ్లు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు.
మూడో, నాలుగో విడతల్లోనూ అర్హత ఆధారంగా మరిన్ని ఇళ్లను మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.ప్రతి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోందని మంత్రి తెలిపారు. ఇంటి నిర్మాణం ఏ దశలో ఉందో దాని ఆధారంగా విడతల వారీగా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు.
ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో అర్హత ఒక్కటే ప్రామాణికమని మంత్రి స్పష్టం చేశారు. కులం, మతం, రాజకీయ అనుబంధం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.
లబ్ధిదారుల కాలనీల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్ వంటి మౌలిక వసతులను కూడా ప్రభుత్వం కల్పిస్తోందని మంత్రి పేర్కొన్నారు."ఇందిరమ్మ ప్రభుత్వం అంటే ఇందిరమ్మ ఇళ్లు. పేదల ముఖాల్లో చిరునవ్వు చూడటమే మా లక్ష్యం" అని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.అంతకుముందు మంత్రులు గూడూరు గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలించి, లబ్ధిదారులతో కలిసి గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఝాన్సీ, ప్రజాప్రతినిధులు, అధికారులు,
సర్పంచులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌కు ఆమోదం

- కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను కోరిన తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్‌రెడ్డి
- హైదరాబాద్‌ను రక్షణ, ఏరోస్పేస్ హబ్‌గా మరింత బలోపేతం చేయాలని విజ్ఞప్తి
- ప్రతిపాదనను పరిశీలిస్తామని హామీ ఇచ్చిన రాజ్‌నాథ్ సింగ్

**ఆదాబ్ సైబరాబాద్, న్యూఢిల్లీ :** హైదరాబాద్--బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను అధికారికంగా రక్షణ, ఏరోస్పేస్ కారిడార్‌గా గుర్తించి ఆమోదించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, క్రీడా వ్యవహారాల సలహాదారు ఏపీ జితేందర్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను ఆయన అధికారిక నివాసంలో జితేందర్‌రెడ్డి కలిశారు. ఈ సమావేశంలో ఖమ్మం ఎంపీ ఆర్. రఘురామ్‌రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి తరఫున గతంలో చేసిన విజ్ఞప్తిని జితేందర్‌రెడ్డి మరోసారి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉత్తరప్రదేశ్, తమిళనాడులో ఇప్పటికే ఉన్న డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ల తరహాలో హైదరాబాద్--బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌ను కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నోటిఫై చేయాలని కోరారు. హైదరాబాద్ దేశంలోని అతిపెద్ద ఏరోస్పేస్, డిఫెన్స్ హబ్‌లలో ఒకటని జితేందర్‌రెడ్డి వివరించారు. నగరంలో డజనుకు పైగా కీలక రక్షణ రంగ ప్రభుత్వ రంగ సంస్థలు (డిఫెన్స్ పీఎస్‌యూలు), వ్యూహాత్మక డీఆర్‌డీవో ప్రయోగశాలలు ఉండటంతో పాటు 1,500కు పైగా ఏరోస్పేస్, డిఫెన్స్ రంగ ఎంఎస్‌ఎంఈలు పనిచేస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా 2025--26లో తెలంగాణ రాష్ట్ర ఏరోస్పేస్, డిఫెన్స్ రంగ ఎగుమతుల్లో 100 శాతం వృద్ధి నమోదైందని ఆయన కేంద్ర మంత్రికి వివరించారు.
ప్రతిపాదిత కారిడార్ ఏర్పాటు ద్వారా దేశీయ రక్షణ ఉత్పత్తుల తయారీ



మరింత బలోపేతం అవుతుందని, పరిశోధన--అభివృద్ధి (ఆర్ అండ్ డి) కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని జితేందర్‌రెడ్డి పేర్కొన్నారు. మౌలిక వసతుల అభివృద్ధి, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు, రక్షణ రంగంలో స్వావలంబనకు ఈ కారిడార్ కీలకంగా మారుతుందని తెలిపారు.



మేక్ ఇన్ ఇండియా కార్యక్రమానికి మరింత ఊతమివ్వడంతో పాటు దేశ రక్షణ సంసిద్ధతను పెంచేందుకు హైదరాబాద్--బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్ గణనీయంగా దోహదపడుతుందని జితేందర్‌రెడ్డి వివరించారు. జితేందర్‌రెడ్డి విజ్ఞప్తిపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనను ప్రభుత్వం తగిన విధంగా పరిశీలిస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

## తెలంగాణ ఇంధన మార్పుపై కాలిఫోర్నియా యూనివర్సిటీలో చర్చలు

**- యూసీ బర్కిలీ ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్‌ను సందర్శించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**

**- పునరుత్పాదక ఇంధన లక్ష్యాల సాధనకు కార్యాచరణ మార్గాలపై చర్చ**

**- తెలంగాణ గ్రీన్ పవర్ విధానం, 24 గంటల విద్యుత్ సరఫరా, హరిత ఇంధన పెట్టుబడులపై ప్రత్యేకంగా చర్చ**




ఆదాబ్ సైబరాబాద్, బర్కిలీ : తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అమెరికాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం (యూసీ బర్కిలీ)లోని ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్ ను సందర్శించారు. యూసీ బర్కిలీ గోల్డ్‌మన్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ పాలసీలో ఉన్న ఈ కేంద్రంలో భారత్ పునరుత్పాదక ఇంధన లక్ష్యాలు, వాటి సాధనకు అవసరమైన కార్యాచరణ మార్గాలు, తెలంగాణలో కొనసాగుతున్న ఇంధన పరివర్తనపై విస్తృతంగా చర్చించారు. భారత్ 2030 నాటికి 500 గిగావాట్ల నాన్-ఫాసిల్ ఇంధన విద్యుత్ సామర్థ్యాన్ని సాధించాలనే లక్ష్యాన్ని పెట్టుకున్న నేపథ్యంలో.. ఇంధన భద్రత, స్వచ్ఛ ఇంధన సాంకేతికతల తగ్గుతున్న వ్యయం ద్వారా లభిస్తున్న సాంకేతిక, ఆర్థిక అవకాశాలపై సమావేశంలో చర్చ జరిగింది.

పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను సాధించేందుకు అవసరమైన విధాన రూపకల్పన, విద్యుత్ గ్రిడ్ ఆధునీకరణ, పరిశ్రమల డీకార్బనైజేషన్, ఇంధన నిల్వ వ్యవస్థల అనుసంధానం, సమాన అవకాశాలతో కూడిన ఇంధన పరివర్తన వంటి అంశాలను నిపుణులు, అధికారులు పరిశీలించారు.

**- తెలంగాణ ఇంధన పరివర్తనపై ప్రత్యేక దృష్టి**

సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ఇంధన పరివర్తనకు ప్రత్యేక ప్రాధాన్యత లభించింది. రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో పునరుత్పాదక విద్యుత్ సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో గ్రీన్ పవర్ పాలసీని రూపొందించిందని వివరించారు. రాష్ట్రంలో గ్రీన్ పవర్ ప్రాజెక్టుల్లో గణనీయమైన పెట్టుబడులను ఆకర్షించడం, సౌర విద్యుత్‌తో పాటు ఇతర పునరుత్పాదక ఇంధన వనరులను విస్తరించడం వంటి చర్యలను ప్రస్తావి ంచారు. మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సౌర విద్యుత్ కార్యక్రమాలు, పీఎం--కుసుమ్ వంటి పథకాల ద్వారా రైతులకు ప్రయోజనం కల్పించే వినూత్న కార్యక్రమాలపైనా చర్చ జరిగింది.పరిశ్రమల అభివృద్ధితో పాటు పునరుత్పాదక ఇంధనాన్ని అనుసంధానం చేయడం, ప్రజలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా, క్లీన్ ఎనర్జీ పరికరాల తయారీని ప్రోత్సహించడం వంటి అంశాలు తెలంగాణ ఇంధన మార్పులో ప్రత్యేక నమూనాగా నిలుస్తున్నాయని సమావేశంలో పేర్కొన్నారు.

**- భవిష్యత్ సహకారంపై చర్చ**

తెలంగాణ, యూసీ బర్కిలీ మధ్య భవిష్యత్తులో మరింత సాంకేతిక సహకారానికి అవకాశాలపై అధికారులు, పరిశోధకులు చర్చించారు. విధాన నిర్ణేతలకు సామర్థ్య నిర్మాణం, విద్యుత్, పరిశ్రమలు, రవాణా, వాతావరణ మార్పులకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి వంటి రంగాల్లో సంయుక్త అధ్యయనాలపై చర్చించారు.క్లీన్ ఎనర్జీ సాంకేతికతల వేగవంతమైన విస్తరణకు అవసరమైన విధానాలు, ఇంధన భద్రతను బలోపేతం చేయడంతో పాటు ఆర్థిక పోటీతత్వాన్ని పెంచే మార్గాలపై కూడా చర్చలు జరిగాయి.యూసీ బర్కిలీకి చెందిన ఇండియా ఎనర్జీ అండ్ క్లైమేట్ సెంటర్, స్వచ్ఛ ఇంధన సాంకేతికత, విధానాలపై విశ్వవిద్యాలయ నైపుణ్యాన్ని సిలికాన్ వ్యాలీ ఆవిష్కరణలతో, కాలిఫోర్నియా అభివృద్ధి చేసిన ఇంధన విధాన అనుభవంతో అనుసంధానం చేస్తూ ఇంధన వ్యవస్థల వేగవంతమైన పరివర్తనకు సహకరిస్తోంది.

## హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ యాదవ్



ఆదాబ్ సైబరాబాద్, జవహర్ నగర్ : హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ ఓబీసీ మోర్చా మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ యాదవ్ తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. చిన్నారితో కలిసి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి దేశభక్తిని చాటారు. త్రివర్ణ పతాకం దేశ గౌరవం, ఐక్యతకు ప్రతీక అని మహేందర్ యాదవ్ పేర్కొన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# వరుణ యాగానికి రంగం సిద్ధం

**- సగం దాటిన నైరుతి రుతుపవనాలు..**

**- ఇంకా స్థిరమైన వరద ప్రవాహాల కోసం తెలంగాణ ఎదురుచూపులు**

**- నాగార్జునసాగర్‌లో పవిత్ర వరుణ యాగం**

**- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరు.. యాగాన్ని నిర్వహించనున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**- ఎల్‌నినో ప్రభావంతో మిగిలిన వర్షాకాలంపై అనిశ్చితి.. వరుణ యాగంపై ఆశలు**



ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ : నైరుతి రుతుపవన కాలం సగం దాటింది. ఆగస్టు రెండో వారం కూడా ప్రారంభమైంది. అయినప్పటికీ తెలంగాణకు జీవనాడులైన కృష్ణా, గోదావరి నదులు రాష్ట్రంలోని జలాశయాలు, సాగునీటి వ్యవస్థలు, రైతులకు భరోసా కల్పించే స్థాయిలో స్థిరమైన, విస్తృతమైన వరద ప్రవాహాలను ఇంకా అందించాల్సి ఉంది.ఇప్పటికే ఎల్‌నినో పరిస్థితులపై ఆందోళనలు, రాష్ట్రంలో వర్షపాతం అసమానంగా నమోదవుతుండటం, రుతుపవనాల మిగిలిన కాలంలో వర్షాల తీరు ఎలా ఉంటుందన్న అనిశ్చితి తెలంగాణకు సవాలుగా మారాయి. రాష్ట్రంలో కురిసే వర్షాల పరిమాణం మాత్రమే కాకుండా.. కృష్ణా, గోదావరి నదుల ఎగువ పరీవాహక ప్రాంతాలైన మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసే వర్షాలు కూడా తెలంగాణ నీటి భద్రతను నిర్ణయించనున్నాయి. ఈ నేపథ్యంలో సోమవారం ఆగస్టు 10న నాగార్జునసాగర్‌లో ప్రత్యేక వరుణ యాగం నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొననుండగా, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి యాగాన్ని ముందుండి నిర్వహించనున్నారు.

తెలంగాణతో పాటు కృష్ణా, గోదావరి నదుల ఎగువ పరీవాహక ప్రాంతాల్లో సమృద్ధిగా, సకాలంలో వర్షాలు కురవాలని, నదుల్లో ఆరోగ్యకరమైన ప్రవాహాలు కొనసాగాలని, జలాశయాలు, చెరువులు నిండాలని, భూగర్భ జలాలు పునరుద్ధరణ చెందాలని, వ్యవసాయ రంగం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ వైదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**- ఎల్‌నినో నీడలో మిగిలిన రుతుపవన కాలం**

నైరుతి రుతుపవనాల మిగిలిన కాలం ఎలా ఉండబోతుందన్నది ప్రస్తుతం కీలకంగా మారింది. ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయన్న అంచనాలు, రుతుపవనాల చివరి దశలో వర్షపాతం అనిశ్చితంగా ఉండే అవకాశాలపై ప్రభుత్వ వర్గాల్లో ఆందోళన నెలకొంది.అసమానమైన రుతుపవనాలు కేవలం వర్షపాత లోటుకే పరిమితం కావు. పంటలకు మొత్తం సీజన్‌లో తగినంత తేమ అవసరం. చెరువులు నిండేందుకు పదేపదే వరద ప్రవాహాలు రావాలి. భూగర్భ జలాలు పునఃచార్జ్ కావాలంటే నిరంతర వర్షాలు అవసరం. భారీ జలాశయాలు కూడా ఒకటి రెండు స్వల్పకాలిక వరదల కంటే నిరంతర ఇన్‌ఫ్లోలను కోరుకుంటాయి.అందువల్ల వర్షపాతం మొత్తం ఎంత అన్నదానితో పాటు ఎక్కడ, ఎప్పుడు, ఎంత విస్తీర్ణంలో వర్షం పడుతోంది అన్నది కూడా అత్యంత కీలకం.

**- తెలంగాణ నీరు.. రాష్ట్ర సరిహద్దులు దాటి వస్తుంది**

తెలంగాణ నీటి భద్రతలో ఎగువ రాష్ట్రాల పాత్ర ఎంత కీలకమో కృష్ణా, గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలను పరిశీలిస్తే అర్థమవుతుంది.కృష్ణా నదీ పరీవాహక ప్రాంతం సుమారు 2.59 లక్షల చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉంది. ఇందులో కర్ణాటక వాటా సుమారు 44 శాతం, మహారాష్ట్ర వాటా సుమారు 27 శాతం. అంటే కృష్ణా బేసిన్‌లో 70 శాతానికి పైగా ప్రాంతం ఈ రెండు రాష్ట్రాల్లోనే ఉంది.

అందువల్ల కర్ణాటక, మహారాష్ట్రల్లోని పశ్చిమ కనుమలు, కృష్ణా, భీమా, తుంగభద్ర నదుల పరీవాహక ప్రాంతాల్లో కురిసే వర్షాలు చివరకు తెలంగాణలోని జూరాల, శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి కీలక జలాశయాలకు చేరే నీటి ప్రవాహాలను ప్రభావితం చేస్తాయి.

గోదావరి విషయంలోనూ ఇదే పరిస్థితి. గోదావరి బేసిన్ సుమారు 3.13 లక్షల చదరపు కిలోమీటర్లు విస్తరించి ఉండగా, అందులో మహారాష్ట్ర వాటా దాదాపు 49 శాతం. నాసిక్, మరాఠ్వాడా తదితర ఎగువ, మధ్య గోదావరి పరీవాహక ప్రాంతాల్లో కురిసే వర్షాలు దిగువకు ప్రవహించి తెలంగాణలోని శ్రీరాంసాగర్, ఎల్లంపల్లి వంటి ప్రాజెక్టులకు నీటిని అందిస్తాయి.అందుకే తెలంగాణ నీటి లెక్కలు కేవలం రాష్ట్ర సరిహద్దులకే పరిమితం కావు. ఎగువ రాష్ట్రాల్లో వర్షపాతం, జలాశయాల నీటిమట్టాలు, పరీవాహక ప్రాంతాల తేమ, నదుల ప్రవాహాలు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాల్సి ఉంటుంది.నాగార్జునసాగర్‌కు ఇంకా భారీ ప్రవాహాల కోసం ఎదురుచూపులుఆదివారం ఉదయం 9 గంటల నాటికి కృష్ణా బేసిన్ ఎగువ, మధ్య ప్రాంతాల్లో గణనీయమైన నీటి ప్రవాహాలు నమోదయ్యాయి.

**- ఆల్మట్టి:**

ఇన్‌ఫ్లో 1,05,332 క్యూసెక్కులు ఉండగా, ఔట్‌ఫ్లో 86,155 క్యూసెక్కులుగా నమోదైంది. జలాశయంలో 113.71 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, పూర్తి సామర్థ్యం 129.72 టీఎంసీలు.

**నారాయణపూర్:**

ఇన్‌ఫ్లో సుమారు 42,000 క్యూసెక్కులు, ఔట్‌ఫ్లో 18,654 క్యూసెక్కులుగా ఉంది.

**జూరాల:**

తెలంగాణ కృష్ణా జలాశయ వ్యవస్థకు ప్రధాన ప్రవేశ ద్వారంగా ఉన్న జూరాలకు ఇన్‌ఫ్లో సుమారు 80,000 క్యూసెక్కులకు చేరగా, ఔట్‌ఫ్లో 46,543 క్యూసెక్కులుగా ఉంది. జలాశయంలో 8.07 టీఎంసీల నిల్వ ఉండగా, పూర్తి సామర్థ్యం 9.66 టీఎంసీలు.

**శ్రీశైలం:**

నిల్వ 179.90 టీఎంసీలకు చేరింది. పూర్తి సామర్థ్యం 215.807 టీఎంసీలు. అంటే ఇంకా సుమారు 35.91 టీఎంసీల ఖాళీ సామర్థ్యం ఉంది.అయితే వరుణ యాగం జరగనున్న నాగార్జునసాగర్ మాత్రం ఇంకా భారీ ప్రవాహాల కోసం ఎదురుచూస్తోంది. జలాశయంలో 145.65 టీఎంసీల నీరు మాత్రమే ఉండగా, పూర్తి నిల్వ సామర్థ్యం 312.045 టీఎంసీలు. అంటే సుమారు 166.39 టీఎంసీల ఖాళీ సామర్థ్యం ఉంది.సాగర్ నీటిమట్టం సుమారు 518 అడుగుల వద్ద ఉండగా, పూర్తి నిల్వ స్థాయి 590 అడుగులు.

గతేడాదితో పోలిస్తే భారీ తేడానాగార్జునసాగర్ ప్రస్తుత పరిస్థితిని గతేడాది ఇదే సమయంతో పోల్చితే వ్యత్యాసం స్పష్టంగా కనిపిస్తోంది.2025 ఆగస్టు 9న నాగార్జునసాగర్‌లో సుమారు 310.25 టీఎంసీల నీరు నిల్వ ఉండగా, నీటిమట్టం 589.40 అడుగుల వద్ద ఉంది. అంటే దాదాపు పూర్తి నిల్వ స్థాయికి చేరింది.అదే సమయంలో ఈ ఏడాది ఆగస్టు 9న నిల్వ 145.65 టీఎంసీలు మాత్రమే. గతేడాది నిల్వతో పోలిస్తే ఈ ఏడాది సాగర్‌లో సగానికి లోపే నీరు ఉంది.ఎందుకు ఇప్పుడే వరుణ యాగం?వరుణ యాగం కేవలం ఒక ఆధ్యాత్మిక కార్యక్రమంగా కాకుండా.. ప్రస్తుత జల పరిస్థితిలో ఒక ప్రత్యేక సందర్భాన్ని ప్రతిబింబిస్తోంది.రుతుపవనాలు పూర్తిగా విఫలమైన తర్వాత ఈ యాగం జరగడం లేదు. నదులు పూర్తిగా ఎండిపోయిన సమయంలోనూ కాదు. నదులు స్పందించడం ప్రారంభించినప్పటికీ, ఆ ప్రవాహాలు నిరంతరంగా కొనసాగుతాయా లేదా అన్న అనిశ్చితి ఉన్న కీలక సమయంలో ఈ యాగం నిర్వహిస్తున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిర్ణయం మేరకు తెలంగాణలో విస్తృతంగా వర్షాలు కురవాలని, కృష్ణా--గోదావరి నదుల్లో ఆరోగ్యకరమైన ప్రవాహాలు కొనసాగాలని, జలాశయాలు, చెరువులు నిండాలని, రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ఈ యాగాన్ని నిర్వహిస్తున్నారు.యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన అర్చకులు, వేద పండితులు ఆలయ సిద్ధాంతితో సంప్రదింపులు జరిపి ఆగస్టు 10ను యాగానికి శుభదినంగా నిర్ణయించారు. నాగార్జున సాగర్‌లోని విజయవిహార్ ప్రాంగణంలో 11 హోమ గుండాలతో, 108 మంది రుత్విక్కులు, అర్చకులు, వేద పండితుల ఆధ్వర్యంలో రోజంతా వైదిక కార్యక్రమాలు కొనసాగనున్నాయి.

**- జలశాస్త్రం--ఆశల మధ్య వరుణ యాగం**

సోమవారం నాగార్జునసాగర్ తీరంలో జరగనున్న కార్యక్రమం ఒకవైపు ఆధునిక జల నిర్వహణను, మరోవైపు వేల ఏళ్లుగా కొనసాగుతున్న భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాన్ని ఒకే వేదికపైకి తీసుకురానుంది.ఒకవైపు ఉపగ్రహ ఆధారిత వాతావరణ అంచనాలు, వర్షపాతం గణాంకాలు, జలాశయాల నీటిమట్టాలు, నదుల ప్రవాహాలు, పంటల నీటి అవసరాల లెక్కలు.. మరోవైపు జలాలకు, వర్షాలకు అధిదేవతగా భావించే వరుణుడిని ప్రార్థించే వైదిక సంప్రదాయం.కృష్ణా తీరంలో 11 హోమ గుండాల ముందు రుత్విక్కులు, వేద పండితులు వర్షాల కోసం ప్రార్థనలు చేయనున్నారు. తెలంగాణతో పాటు కృష్ణా, గోదావరి నదులకు నీటిని అందించే దూర ప్రాంతాల ఎగువ పరీవాహక ప్రాంతాల్లోనూ సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షించనున్నారు.నదులు పరవళ్లు తొక్కాలని.. జలాశయాలు నిండాలని.. గ్రామీణ చెరువులు కళకళలాడాలని.. భూగర్భ జలాలు పెరగాలని.. పంటలు పండాలని.. రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థనలు సాగనున్నాయి.

అయితే ఈ పవిత్ర యాగం వెనుక ఒక స్పష్టమైన జల వాస్తవం కూడా ఉంది. తెలంగాణకు జీవనాడులైన కృష్ణా, గోదావరి నదులు ఇంకా పూర్తిస్థాయిలో స్థిరమైన ప్రవాహాలను అందించాల్సి ఉంది.నాగార్జునసాగర్ తీరంలో వరుణ యాగం కోసం పవిత్ర అగ్నులు వెలిగే వేళ.. తెలంగాణ చూపులు మాత్రం రెండు దిశల్లో ఉంటాయి. ఒకవైపు ఎగువ నుంచి వస్తున్న నీటిని నమోదు చేస్తున్న నదీ గేజ్‌ల వైపు.. మరోవైపు తెలంగాణతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల్లో మిగిలిన రుతుపవనాల ఆకాశం వైపు.ఎంత వర్షం కురుస్తుంది? ఎంత నీరు వస్తుంది? ఎంతకాలం ప్రవాహాలు కొనసాగుతాయి? ఈ ప్రశ్నల సమాధానాలే తెలంగాణ మిగిలిన వ్యవసాయ సీజన్‌కు నీటి భద్రతను నిర్ణయించనున్నాయి.

## ఖమ్మం నగరం మామిళ్లగూడెం నుంచి ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్‌గా అర్వపల్లి అఖిల నాగ రమ్య





**- చిన్ననాటి నుంచే క్రమశిక్షణతో చదువుతూ, ఉన్నత స్థాయికి ఎదిగిన యువతి.**

ఆదాబ్ హైదరాబాద్, ఖమ్మం :ఖమ్మం జిల్లాలో మామిళ్లగూడెం ప్రాంతం లో నివాసం ఉండే మధ్యతరగతి కుటుంబానికి చెందిన అర్వపల్లి నగేష్- శ్రీలక్ష్మి ల కుమార్తె అఖిల నాగరమ్య, చిన్ననాటి నుండే చదువులో ముందుండి,ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా పట్టుదలతో, ఉన్నత చదువులు చదివి నేడు దేశంలోనే ప్రముఖ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించే స్థాయికి ఎదిగారు. కష్టపడి చదివి, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఆమె విద్యా ప్రస్థానం నిరూపిస్తోంది. ఎన్ని కష్టాలు ఎదురైనా తన కుమార్తె భవిష్యత్తు బాగుండాలని, ఆర్థికంగా ఎన్నో సమస్యలు తలెత్తిన, కుమార్తెను వెన్ను తట్టి ప్రోత్సహించడంలో తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించారు. తద్వారా అఖిల నాగ రమ్య 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మామిళ్లగూడెంలోని మాంటిస్సోరి ప్రైవేట్ స్కూల్‌లో విద్యనభ్యసించారు. అనంతరం ఇంటర్ విద్యను సాహితి జూనియర్ కాలేజీలో పూర్తిచేశారు. ఉన్నత విద్యలో భాగంగా గుంటూరులోని మాస్టర్ మైండ్స్ కాలేజీలో తన చదువును కొనసాగించారు.విద్యార్థి దశ నుంచే పట్టుదల, క్రమశిక్షణతో చదువుతూ, తన లక్ష్యాన్ని చేరుకునేందుకు కృషి చేసిన అఖిల నాగ రమ్య, తాజాగా ఐసీఐసీఐ బ్యాంకులో డిప్యూటీ మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించటం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, ఆమెను చదివించిన ఉపాధ్యాయుల్లో ఆనందాన్ని నింపింది.విద్యకు కృషి తోడైతే విజయానికి హద్దులు ఉండవు, అన్నట్లుగా అఖిల నాగ రమ్య సాధించిన ఈ విజయాన్ని పలువురు అభినందిస్తున్నారు. ఆమె మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, తల్లిదండ్రులకు, చదివిన పాఠశాల--కళాశాలలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

**- తల్లిదండ్రుల ఆనందం.**

కూతురు చిన్ననాటి నుంచి కష్టపడి చదువుకుని ఉన్నత ఉద్యోగాన్ని సాధించడం పట్ల తల్లిదండ్రులు నగేష్, శ్రీలక్ష్మి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అఖిల నాగ రమ్య భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు. మామిళ్లగూడెం నుంచి ప్రారంభమైన అఖిల నాగ రమ్య విద్యా ప్రయాణం ఐసీఐసీఐ బ్యాంక్ డిప్యూటీ మేనేజర్ స్థాయికి చేరుకోవడం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని, ఖమ్మం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.

# ఘనంగా తెలంగాణ స్టేట్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యాలయం ప్రారంభం

**- జిల్లా అధ్యక్షుడిగా మహమ్మద్ మహముద్ ఏకగ్రీవ ఎన్నిక.**

ఆదాబ్ సైబరాబాద్, ఖమ్మం :తెలంగాణ స్టేట్ మ్యారేజ్ బ్యూరోస్ వెల్ఫేర్ అసోసియేషన్‌రిజిస్ట్రేషన్ నంబర్: 422/2022 ఖమ్మం జిల్లా నూతన కార్యాలయాన్ని సోమవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో వరంగల్ క్రాస్ రోడ్ సమీపంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఎదురుగా ఉన్న ఎం.డీ జాన్‌బీ నగర్, వరంగల్ క్రాస్ రోడ్ డిబిఆర్ సర్కిల్ రోడ్ నెంబర్ 1 లో ఘనంగా ప్రారంభమైంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు శిగిలంబట్ల యాదగిరి, రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ నరాల రుక్మారావు, ప్రధాన కార్యదర్శి రఫీ షేక్, ఖమ్మం జిల్లా సీ.పీ.ఐ కమిటీ కార్యదర్శి సభ్యుడు సురేందర్ కార్యాలయాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఖమ్మం జిల్లా మ్యారేజ్ బ్యూరో మధ్యవర్తుల సభ్యులందరూ కలిసి మహమ్మద్ మహముద్ ను ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ మహిముద్‌ను రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులు సన్మానించి అధ్యక్ష బాధ్యతలు స్వీకరించే కార్యక్రమాన్ని నిర్వహించారు.





కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులు, గౌరవ సలహాదారు కత్తుల వినోద్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ భువనగిరి రమేష్, ప్రత్యేక సలహాదారు యాదయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి షేక్ నిజాముద్దీన్, రాష్ట్ర మహిళా సహాయ కార్యదర్శి శెట్టి సంధ్యారాణి, మహిళా కార్యనిర్వహణ కార్యదర్శి మహమ్మద్ జరీనా, ఖమ్మం జిల్లా మహిళా సభ్యులు రహీమున్నీసా, ఖాజాబీ, రెహనా, వెంకటలక్ష్మి, అక్బర్, మీరా, నాగుల్ మీరా పాల్గొన్నారు.అలాగే కొత్తగూడెం జిల్లా నుంచి సత్తార్, మహబూబాబాద్ జిల్లా నుంచి గౌస్ బాషా, అక్బర్, సూర్యాపేట జిల్లా కార్యవర్గ కమిటీ సభ్యులు శాంతి, రమణతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా మ్యారేజ్ బ్యూరో మధ్యవర్తుల సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఖమ్మం, కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో మ్యారేజ్ బ్యూరో సభ్యులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# కొత్తపల్లి బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు ఎప్పుడు?

- వారం రోజుల్లో పనులు ప్రారంభించాలి..లేకుంటే భారీ ధర్నా
- ప్రతిపక్షాలను తిట్టడం మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టండి:పద్మా దేవేందర్‌రెడ్డి





**పాపన్నపేట,ఆగస్టు,10,**
మెదక్--బొడ్మెట్‌పల్లి ప్రధాన మార్గంలోని కొత్తపల్లి వద్ద బ్రిడ్జికి అప్రోచ్ రోడ్డు నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు.సోమవారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి బ్రిడ్జిని పరిశీలించి, వాహనదారుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ,బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ.1.40 కోట్లతో బ్రిడ్జి నిర్మించినప్పటికీ అప్రోచ్ రోడ్డు లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.బ్రిడ్జి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వం, అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు.వారం రోజుల్లోగా అప్రోచ్ రోడ్డు పనులు ప్రారంభించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా చేపడతామని హెచ్చరించారు.ప్రతిపక్షాలను విమర్శించడం మానుకుని ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# సాయిబాబా కాలనీలో అంగరంగ వైభవంగా పోచమ్మ బోనాలు

- కన్నుల పండువగా బోనాల ఊరేగింపు.. ఆకట్టుకున్న పోతురాజుల నృత్యాలు, శివసత్తుల శిగాలు
- భక్తిశ్రద్ధలతో అమ్మవారికి అభిషేకం, అలంకరణ, ప్రత్యేక పూజలు
- ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.. ఘనంగా పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు





**ఆదాబ్ సైబరాబాద్ షాద్ నగర్, ఆగస్టు 10:**సాయిబాబా కాలనీలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకోగా, పోచమ్మ తల్లి బోనాల ఊరేగింపు కన్నుల పండువగా సాగింది. పోతురాజుల నృత్యాలు, శివసత్తుల శిగాలతో కాలనీ పరిసరాలు మార్మోగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో బోనాలతో పాల్గొని అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఉదయం ఆలయంలో అమ్మవారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం 4 గంటల నుంచి బోనాల ఊరేగింపు ప్రారంభమై సాయిబాబా కాలనీతో పాటు పరిసర కాలనీల్లో ఉత్సవ వాతావరణాన్ని నింపింది.

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌బోనాల ఉత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. గ్రామదేవతలను భక్తిశ్రద్ధలతో కొలవడం తెలంగాణ ప్రజల ఆచార వ్యవహారాల్లో అంతర్భాగమని పేర్కొన్నారు.“పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకుంటున్నాను. కాలనీల్లో ఐక్యత, సోదరభావం మరింత పెరగాలని, ప్రజలందరూ కలిసి కట్టుగా అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. భక్తితో నిర్వహించే ఇలాంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఎంతో దోహదపడతాయి” అని ఎమ్మెల్యే అన్నారు.సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో బోనాల వేడుకలను ఎంతో చక్కగా నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే శంకర్ ప్రశంసించారు.

బోనాలు తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబం: మున్సిపల్ చైర్మన్ అగనూరు బసవేశ్వరప్పగౌరవ అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అగనూరు బసవేశ్వరప్ప మాట్లాడుతూ.. బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మీయతకు, భక్తికి, సంస్కృతికి ప్రతిబింబమని అన్నారు.“అమ్మవారికి బోనం సమర్పించడం ద్వారా ప్రజలు తమ భక్తిని చాటుకుంటారు. ప్రజలందరూ ఐక్యంగా జరుపుకునే ఈ పండుగలు మన మధ్య సోదరభావాన్ని మరింత బలపరుస్తాయి. సాయిబాబా కాలనీలో ఇంత ఘనంగా బోనాల ఉత్సవాలను నిర్వహించడం సంతోషకరమైన విషయం” అని ఆయన అన్నారు.కాలనీ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ముందుకు తీసుకెళ్తున్న అభివృద్ధి కమిటీని ఆయన అభినందించారు.

భక్తి.. సంప్రదాయం.. ఐక్యతకు ప్రతీకగా పోచమ్మ బోనాలు: డాక్టర్ కొమ్ము వెంకన్న బాబుకార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ.. పోచమ్మ బోనాలు కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, తెలంగాణ ప్రజల ఆత్మీయత, ఆచార సంప్రదాయాలు, భక్తి, సామాజిక ఐక్యతకు ప్రతీక అని అన్నారు.“అమ్మవారికి బోనం సమర్పించడం మన పూర్వీకుల నుంచి వస్తున్న పవిత్రమైన సంప్రదాయం. ప్రజలు తమ కుటుంబాలు, సమాజం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో కొలుస్తారు. ఈ వేడుకల్లో మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం మన సంస్కృతిపై వారికి ఉన్న మమకారానికి నిదర్శనం. సాయిబాబా కాలనీతో పాటు పరిసర కాలనీల ప్రజలందరూ కలిసికట్టుగా ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయడం ఎంతో ఆనందంగా ఉంది” అని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రజలను ఏకం చేసే ఆధ్యాత్మిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కాలనీల ప్రజలు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రాజు నాయక్, శివ ఎస్పీ, ప్రవీణ్, అనిల్, కో-ఆప్షన్ మెంబర్ పులిమామిడి లతా శ్రీశైలం గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టి. కరుణాకర్, వివిధ గ్రామాల సర్పంచులు, సింగిల్ విండో చైర్మన్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.సాయిబాబా కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జక్కుల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, కోశాధికారి టి. రాజేష్ కుమార్, సమన్వయకర్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు, పూజారి మహాదేవన్, మాజీ అధ్యక్షులు, మాజీ కార్యదర్శులు, మాజీ కోశాధికారులు, ఉపాధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు, ముఖ్య సలహాదారు పినపాక ప్రభాకర్ రావు, లీగల్ అడ్వైజర్ బెన్నూరి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.కాలనీలన్నీ ఒక్కటై.. పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాన్ని విజయవంతంసాయిబాబా కాలనీతో పాటు బాబానగర్-2, అరుణోదయ, సాయి ప్రియ, డ్రీమ్‌ల్యాండ్ తదితర కాలనీలకు చెందిన పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించగా, పోతురాజుల నృత్యాలు, శివసత్తుల శిగాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

బోనాల ఊరేగింపు సందర్భంగా “జై పోచమ్మ తల్లి” నినాదాలతో పరిసర ప్రాంతాలు మార్మోగాయి. భక్తుల సందడితో సాయిబాబా కాలనీ పండుగ వాతావరణాన్ని తలపించింది. కమిటీ సభ్యుల సమన్వయం, కాలనీ ప్రజల సహకారంతో పోచమ్మ బోనాల ఉత్సవం విజయవంతంగా, దిగ్విజయంగా ముగిసింది.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలి..

- పటాన్‌చెరులో నేడు టీయూడబ్ల్యూజే--ఐజేయూ సమావేశం
- సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి



**రామచంద్రపురం ఆగస్టు 10;(**
జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేయాలని టీయూడబ్ల్యూజే--ఐజేయూ సంగారెడ్డి జిల్లా జాయింట్ సెక్రటరీ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. టీయూడబ్ల్యూజే--ఐజేయూ ఆధ్వర్యంలో పటాన్‌చెరు నియోజకవర్గ సమావేశం ఆగస్టు 11న ఉదయం 11 గంటలకు రామచంద్రాపురంలోని లక్ష్మీ గార్డెన్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయిలో సంఘాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టుల సమస్యలపై సమావేశంలో చర్చించి, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. పటాన్‌చెరు నియోజకవర్గానికి టీయూడబ్ల్యూజే--ఐజేయూ కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. సమావేశానికి టీయూడబ్ల్యూజే--ఐజేయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ఏ.కె. ఫైజల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారు యాదగిరి, రాష్ట్ర కమిటీ కార్యవర్గ సభ్యులు అబ్దుల్ బాసిద్, జిల్లా ప్రధాన కార్యదర్శి రుమాండ్ల అనిల్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఆసిఫ్, జనరల్ సెక్రటరీ చెన్న బసవేశ్వర్ తదితరులు పాల్గొంటారని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టు మిత్రులందరూ పెద్ద సంఖ్యలో హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు ప్రజలకు భరోసాగా నిలవాలి

- పరిష్కరించిన ఫిర్యాదు తిరిగి పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి
- సత్వర, నాణ్యమైన పరిష్కారమే ప్రజల సంతృప్తికి కొలమానం
- ఫిర్యాదుల పరిష్కారంలో అలసత్వం వహించే అధికారులపై చర్యలు తప్పవు

....జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ







**విజయవాడ: ఆగస్టు 10, 2026.**
ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి, ఫిర్యాదుదారులకు భరోసా కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ యంత్రాంగంపై నమ్మకంతో పీజీఆర్ఎస్ ద్వారా తెలియజేస్తున్నందున, ప్రతి అర్జీని తమ సొంత సమస్యగా భావించి సత్వర, నాణ్యమైన పరిష్కారం అందించాలని సూచించారు. జిల్లా కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి జిల్లా కలెక్టర్ డా.లక్ష్మీశ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి పెండింగ్‌లో ఉన్న, ఇప్పటికే పరిష్కరించిన పీజీఆర్ఎస్ ఫిర్యాదులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారీగా ఫిర్యాదుల పరిష్కార పురోగతిని కలెక్టర్ పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్దేశిత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత వారం నుంచి పెండింగ్‌లో ఉన్న పీజీఆర్ఎస్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించి క్లోజ్ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని, ప్రతి అర్జీని పూర్తిగా పరిశీలించి సమస్యకు మూలకారణాన్ని గుర్తించి పరిష్కారం చూపాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి పరిస్థితులను స్వయంగా పరిశీలించాలని, ఫిర్యాదుదారులతో మాట్లాడి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి సంబంధం ఉన్న వ్యక్తులను ఒకచోట కూర్చోబెట్టి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, వాస్తవ పరిస్థితులను గుర్తించి వీలైనంత వరకు అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. ఒకసారి పరిష్కరించిన ఫిర్యాదు తిరిగి పునరావృతమయ్యే పరిస్థితి రాకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదు పరిష్కరించబడిందనే విషయాన్ని కేవలం అధికారిక ప్రక్రియగా చూడకుండా, ఫిర్యాదుదారుడు పూర్తిగా సంతృప్తి చెందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. సమస్యను వెంటనే పరిష్కరించలేని పరిస్థితులు ఉన్నప్పుడు, అందుకు గల కారణాలను ఫిర్యాదుదారులకు స్పష్టంగా వివరించి, తదుపరి తీసుకునే చర్యలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. ఎరువుల సరఫరా, పంటల మార్పిడి, ఇంటర్‌క్రాపింగ్ తదితర అంశాలపై రైతులకు మరింత అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోలు, మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సమస్యలను నేరుగా తెలుసుకోవాలని, అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని సూచించారు. రైతులకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ విధానాలు, సాగులో అనుసరించాల్సిన పద్ధతులపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి అర్జీదారుడితో గౌరవంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించి, వారి సమస్యను తమ సమస్యగా భావించి పరిష్కరించాలన్నారు. ప్రజలకు ప్రభుత్వ యంత్రాంగంపై మరింత నమ్మకం కలిగేలా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం, అలసత్వం ప్రదర్శించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ హెచ్చరించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచడం, నామమాత్రపు పరిష్కారాలు చూపించడం, సమస్యను పూర్తిగా పరిష్కరించకుండా అర్జీని క్లోజ్ చేయడం వంటి చర్యలను ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రజలకు సత్వర, నాణ్యమైన సేవలు అందించడం ప్రతి అధికారి బాధ్యత అని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 178 అర్జీలను స్వీకరించినట్లు జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహ, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి. జ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఏఎంసీడైరెక్టర్ స్టాలిన్ నర్సింలు జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నేతలు



**చేగుంట, ఆగస్టు 10**
చేగుంట ఎఎంసి డైరెక్టర్ స్టాలిన్ నర్సింలు జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రజనకు ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి స్టాలిన్ నర్సింలు గారిని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రజనకు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, స్టాలిన్ నర్సింలు రైతులకు, ప్రజలకు చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డీసీసీ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ భాగ్యరాజ్, చేగుంట ఉపసర్పంచ్ రఫీ, ఏఎంసీ డైరెక్టర్లు అన్నం ఆంజనేయులు, మొజామిల్, మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ కోండి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మండల మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మెలూహా నుంచి ‘అర్థ సూత్రం’

**బెంగళూరు,ఆగస్టు,10,**
బెంగళూరుకు చెందిన ఏఐ ఆధారిత జ్యోతిష్య వేదిక మెలూహా ‘అర్థ సూత్రం’ పేరుతో వ్యక్తిగత సంపద జ్యోతిష్య నివేదికను ప్రారంభించింది. వేద జ్యోతిష్య పరిజ్ఞానాన్ని కృత్రిమ మేధస్సు (ఏఐ) సాంకేతికతతో అనుసంధానించి, వ్యక్తుల ఆర్థిక సామర్థ్యం, వృత్తి అభివృద్ధి,ఆదాయ అవకాశాలు, సంపదకు సంబంధించిన ధోరణులపై వ్యక్తిగతీకరించిన అవగాహనను అందించడం ఈ నివేదిక లక్ష్యమని సంస్థ తెలిపింది.వ్యక్తి జన్మకుండలి, గ్రహాల ప్రభావాలు, సంపద, ఉద్యోగం, ఆదాయం, ఆర్థిక అవకాశాలకు సంబంధించిన జ్యోతిష్య కలయికలను విశ్లేషించి ‘అర్థ సూత్రం’ద్వారా వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తారు.సంపద యోగాలు,అనుకూలమైన ఆర్థిక కాలాలు,వృత్తి మరియు ఆదాయ సామర్థ్యంతో పాటు వ్యక్తిగత పరిహారాలు, సూచనలను కూడా నివేదిక అందిస్తుంది.సంపదకు సంబంధించిన జ్యోతిష్య మార్గదర్శకత్వంపై వినియోగదారుల్లో ఆసక్తి పెరుగుతోందని మెలూహా తెలిపింది.సంస్థ ప్లాట్‌ఫామ్‌లోని మొత్తం ప్రశ్నల్లో దాదాపు 15 శాతం సంపదకు సంబంధించినవే కాగా, గత 12 నెలల్లో ఇటువంటి ప్రశ్నలు 50 శాతానికి పైగా పెరిగినట్లు చేయడంలో తమ ఏఐ సాంకేతికత సహాయపడుతుందని మెలూహా పేర్కొంది. సంప్రదాయ జ్యోతిష్యాన్ని భర్తీ చేయడం కాకుండా, వ్యక్తిగతీకరించిన జ్యోతిష్య మార్గదర్శకత్వాన్ని మరింత సులభంగా అందించేందుకు ఏఐని సహాయక సాంకేతికతగా మార్గదర్శకంగా ఉపయో గపడు తుందని చెప్పారు.ప్రస్తుతం మెలూహా 190 దేశాల్లో 30 లక్షలకు పైగా వినియోగదారులకు సేవలందిస్తోందని సంస్థ తెలిపింది. సంబంధాలు, కెరీర్, వ్యక్తిగత అభివృద్ధి, సంపద తదితర అంశాల్లో ఏఐ ఆధారిత వ్యక్తిగత మార్గదర్శకత్వాన్ని అందిస్తోంది.